# గ్రూప్‌-1, 2 పోస్టులు భారీగా పెంపు

**సాక్షి, అమరావతి:** సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులకు తీపికబురు చెప్పారు. రాష్ట్రంలో గ్రూప్‌–1, 2 పోస్టులకు సంబంధించి ఇప్పటికే జాబ్‌ క్యాలెండర్‌లో ప్రకటించిన పోస్టుల కంటే ఎక్కువ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో రాష్ట్రంలో ఈ పోస్టులు బాగా పెరిగాయి. గతంలో ఈ కేటగిరీల కింద కేవలం 36 పోస్టులు మాత్రమే పేర్కొనగా ఇప్పుడు వాటి సంఖ్య భారీగా పెరిగింది. దీంతో గ్రూప్‌–1లో 110, గ్రూప్‌–2లో 182 పోస్టులు.. మొత్తం కలిపి 292 పోస్టులు వచ్చాయి. అలాగే, గ్రూప్‌–1లో డిప్యూటీ కలెక్టర్లు, ఆర్టీఓ, సీటీఓ, డీఎస్పీ, డీఎఫ్‌ఓ, మున్సిపల్‌ కమిషనర్లు, ఎంపీడీఓ వంటి పోస్టులు ఉండగా, గ్రూప్‌–2లో డిప్యూటీ తహసీల్దార్లు, సబ్‌ రిజిస్ట్రార్‌లు, ట్రెజరీ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ త్వరలో నోటిఫికేషన్లు జారీచేయనుంది.

## గ్రూప్‌–1 పోస్టులు ఇవే..

| విభాగం | పోస్టులు |
|---|---|
| డిప్యూటీ కలెక్టర్లు | 10 |
| రోడ్‌ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్లు (ఆర్టీఓ) | 07 |
| కమర్షియల్‌ ట్యాక్స్‌ ఆఫీసర్లు (సీటీఓ) | 12 |
| జిల్లా రిజిస్ట్రార్‌ (స్టాంప్స్‌ అండ్‌ రిజిస్ట్రేషన్లు) | 06 |
| జిల్లా గిరిజన సంక్షేమ అధికారి | 01 |
| జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి | 01 |
| జిల్లా బీసీ సంక్షేమ అధికారి | 03 |
| డీఎస్పీ (సివిల్‌) | 13 |
| డీఎస్పీ (జైళ్లు/పురుషులు) | 02 |
| జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్‌ఓ) | 02 |
| అసిస్టెంట్‌ లేబర్‌ కమిషనర్‌ | 03 |
| మున్సిపల్‌ కమిషనర్‌ | 01 |
| మున్సిపల్‌ కమిషనర్‌ గ్రేడ్‌-2 | 08 |
| డిప్యూటీ రిజిస్ట్రార్‌ (కోపరేటివ్‌ డిపార్ట్‌మెంట్‌) | 02 |
| లే సెక్రటరీ అండ్‌ ట్రెజరర్‌ గ్రేడ్‌-2 | 05 |
| ఏటీఓ/ఏఏఓ (ట్రెజరీస్‌ డిపార్ట్‌మెంట్‌) | 08 |
| ఏఏఓ (డీఎస్‌ఏ) (స్టేట్‌ ఆడిట్‌ డిపార్ట్‌మెంట్‌) | 04 |
| ఏఓ (డైరెక్టర్‌ అండ్‌ పబ్లిక్‌ హెల్త్‌ అండ్‌ ఫ్యామిలీ వెల్ఫేర్‌) | 15 |
| ఎంపీడీఓ | 07 |
| మొత్తం | 110 |

## గ్రూప్‌–2 పోస్టులు..

| విభాగం | పోస్టులు |
|---|---|
| డిప్యూటీ తహసీల్దార్‌ | 30 |
| సబ్‌ రిజిస్ట్రార్‌ గ్రేడ్‌-2 | 16 |
| అసిస్టెంట్‌ రిజిస్ట్రార్‌, కోపరేటివ్‌ | 15 |
| మున్సిపల్‌ కమిషనర్‌ గ్రేడ్‌-3 | 05 |
| ఏఎల్‌ఓ (లేబర్‌) | 10 |
| ఏఎస్‌ఓ (లా) | 02 |
| ఏఎస్‌ఓ (లెజిస్లేచర్‌) | 04 |
| ఏఎస్‌ఓ (సాధారణ పరిపాలన) | 50 |
| జేఏ (సీసీఎస్‌) | 05 |
| సీనియర్‌ అకౌంటెంట్‌ (ట్రెజరీ) | 10 |
| జూనియర్‌ అకౌంటెంట్‌ (ట్రెజరీ) | 20 |
| సీనియర్‌ ఆడిటర్‌ (స్టేట్‌ ఆడిట్‌ డిపార్ట్‌మెంట్‌) | 05 |
| ఆడిటర్‌ (పే అండ్‌ అలవెన్స్‌ డిపార్ట్‌మెంట్‌) | 10 |
| మొత్తం | 182 |

